కథ

# చిగురించిన జీవితం

కె.వి.సుమలత

**సత్యం రూముకు వచ్చి బట్టలు మార్చుకొని సిగరెట్టు వెలిగించి టేబుల్ మీద ఉన్న ఆంధ్రభూమి వారపత్రిక చదువుతూ ఈజీ ఛెయిర్‌లో రిలాక్సయ్యాడు.**

ఉరుములు, మెరుపులతో వర్షం ఆరంభమయింది. పత్రిక చదువుతూ మధ్య మధ్యలో కిటికీలో నుండి వానను చూస్తున్నాడు సత్యం. దాదాపు రెండు గంటలసేపు బ్రహ్మాండమైన వర్షం పడింది. కడుపులో ఎలుకలు పరుగెడుతున్నట్లు అనిపించటంతో టైం చూసాడు. ఏడు గంటలు దాటింది. పుస్తకం మూసి మళ్ళీ బట్టలు మార్చుకొని గొడుగు తీసుకొని రూమ్ లాక్ చేసి హోటల్‌కి నడవ సాగాడు.

చెదురు మదురుగా పడుతున్న వానజల్లులో తడుస్తూ నడుస్తున్న సత్యానికి రోడ్డు మధ్యలో జనం గుమిగూడడం కనిపించింది. 'ఆకలి వేస్తుంది. వెళ్ళిపోదాం' అనిపించినా అతని మనసు ఊరుకోలేదు. జనం మధ్యలోకి వెళ్ళి చూసాడు. ఇంచుమించుగా సత్యం వయసే ఉన్న ఒక యువకుడు ఒక పెద్దాయనని బైక్ మీద తీసుకెళ్తుండగా బైక్ స్లిప్ అయి ఇద్దరూ పడ్డారు. పెద్దాయన కాలు విరిగినట్లుంది. కదపలేక నెప్పితో అల్లాడిపోతున్నాడు. ఆ యువకుడికి కూడా దెబ్బలు తగిలాయి కానీ బలమైనవి కావు.

చుట్టూ మూగిన జనం వేడుక చూస్తూ "ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? ఇతను నీకేమవుతాడు" అనే ప్రశ్నలతో ఆ యువకుడిని విసిగిస్తున్నారే కానీ చొరవ చేసి హాస్పిటల్‌కి తీసుకు వెళ్దామన్న ఆలోచన ఎవరికీ రావడం లేదు.

సత్యం చేతిలో గొడుగు మడచి జరిగిన షాక్‌లో నుండి అప్పుడప్పుడే తేరుకుంటున్న ఆ యువకుడికి చేయందించి లేపి నిలబెట్టాడు. ఆ దారిలో వెళ్తున్న ఆటోని పిలిచి దగ్గరలో ఉన్న ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కి వెళ్దామని ఆటో అబ్బాయి సహాయంతో ఆ పెద్దాయనని ఆటోలో వెనుక పడుకోబెట్టాడు.

సత్యం ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చుంటూ "బైక్ స్టార్ట్ అవుతుందేమో చూసుకొని మీరు వెనుక రండి ఈలోగా నేను హాస్పిటల్‌లో జాయిన్ చేస్తాను" అన్నాడు యువకుడి వైపు చూస్తూ.

ఆపద సమయంలో దేవుడిలా వచ్చి సహాయం చేస్తున్న సత్యం వైపు కృతజ్ఞతా పూర్వకమైన చూపుతో చూస్తూ సరేనంటూ తలాడించాడతడు.

సత్యం పెద్దాయనను హాస్పిటల్‌లో జాయిన్ చేసాడు. ఈలోగా అక్కడకు వచ్చిన యువకుడు "ఆటో డబ్బులు" అంటూ జేబులో పర్సు తీయబోయాడు.

"అదంతా తరువాత... ముందు డాక్టర్ గారు స్కానింగ్ చేయించమన్నారు. ఇంతకీ ఆయన మీకేమవుతారు?" అన్నాడు సత్యం.

"నా పేరు సాగర్. నేను ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులో యు.డి.సిగా పనిచేస్తున్నాను. ఆయన మా నాన్నగారు. జ్వరంగా ఉందని హాస్పిటల్‌కి తీసుకెళ్ళి వర్షం తగ్గాక ఇంటికి వెళ్తున్నాము. వర్షం మూలంగా బైక్ స్లిప్ అయింది. జరిగిందేంటో అర్థం కాలేదసలు. సమయానికి ఆపద్బాంధవుడిలా వచ్చి ఆదుకున్నారు. మీకెలా థాంక్స్ చెప్పుకోవాలో తెలియడం లేదు" అన్నాడు సత్యం చేతులు పట్టుకుంటూ.

"సాటి మనిషిగా అది నా కర్తవ్యం. పదండి స్కానింగ్ చేయించుదాము" అంటూ దారితీసాడు.



స్కానింగ్‌లో మోకాలు క్రింది భాగంలో ఎముక కొంచెం చిట్లిందని రిపోర్ట్ వచ్చింది. డాక్టర్‌గారు సిమెంట్ ప్లాస్టర్ వేసారు. రెండు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి తరువాత ఇంటికి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు.

స్ట్రెచర్ మీద సాగర్ తండ్రి ప్రభాకర్‌గారిని రూముకి తీసుకువచ్చి మంచంపై పడుకోబెట్టారు. మత్తు ఇంజెక్షన్ ప్రభావం వల్ల ప్రభాకర్‌గారు నిద్రపోతున్నారు.

"మీరు చాలాసేపటి నుండి మా దగ్గరే ఉండిపోయారు. మా కోసం చాలా శ్రమ తీసుకున్నారు. చాలా థాంక్సండీ" సాగర్ సత్యంతో అన్నాడు.

"మీరు హాస్పిటల్‌కని వచ్చి యాక్సిడెంట్ పాలయ్యారు. ఇంటి దగ్గర మీ వాళ్ళకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారా" అన్నాడు సత్యం.

"అమ్మ ఎంత కంగారుపడుతుందో? ఈ గొడవలో పడి అన్నీ మరచిపోయాను" అని జేబులో ఫోన్ కోసం తడిమాడు సాగర్.

చేతికి సెల్ తగలకపోవడంతో కంగారుగా మళ్ళీ వెతికాడు. దొరకలేదు.

"నా సెల్ ఎక్కడో పడిపోయి ఉంటుంది" అన్నాడు సాగర్.

"వర్షంగా ఉందని నేను సెల్ తీసుకు రాలేదు. బయట నుండి చేస్తారా? అయినా పాపం ఆవిడ కంగారుపడతారేమో! మీరు వెళ్ళి చెప్పి తీసుకురండి. మీరు వచ్చేదాకా నేను ఉంటాను" అన్నాడు సత్యం.

సత్యం చెప్పింది సబబుగా అనిపించింది సాగర్‌కి.

"మీకు అనవసర శ్రమ" అంటూ ఏదో అనబోతున్న సాగర్‌ని వారించాడు సత్యం.

"నేను ఒంటరివాడిని. రూములో ఉంటున్నాను. రైల్వే సూపరింటెండెంట్ ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాను. నా పేరు సత్యనారాయణ. అందరూ సత్యం అంటారు. మీరు అలాగే పిలువవచ్చు. నా కోసం ఎదురు చూసే వాళ్ళెవరూ లేరు. మీరు సంకోచించకుండా వెళ్ళండి. మీ నాన్నగార్కి స్పృహ వచ్చేలోపు తిరిగి వస్తారు" అన్నాడు సత్యం.

తేలిక పడిన మనసుతో అక్కడ నుండి వెళ్ళిపోయాడు సాగర్.

ఒకసారి రూములోపలకెళ్ళి ప్రభాకర్‌గారిని చూసి ఆయన నిద్రపోతున్నారని నెమ్మదిగా తలుపులు చేరవేసి బయట ఉన్న కుర్చీలో కూర్చున్నాడు సత్యం.

అలా కుర్చీలో కూర్చొని ఏవేవో జ్ఞాపకాలు అతడిని చుట్టుముడుతుండడంతో నిస్తేజంగా వుండిపోయాడు.

చాలాసేపటి తరువాత సన్నగా ఏడుస్తున్న ఆడమనిషి గొంతు దగ్గరగా వినిపించటంతో అటు చూసాడు. సాగర్, వాళ్ళ అమ్మగారనుకుంటా ఏడుస్తూనే వస్తున్నారు. లేచి నిలబడ్డాడు సత్యం. ఆవిడ రూములోకి వెళ్ళగానే సాగర్‌తో "వెళ్తున్నాను సాగర్ మళ్ళీ కలుస్తాను" అని మరో మాటకు అవకాశమివ్వకుండా బయటకు నడిచాడు సత్యం.



అప్పటివరకు మాయమయిన ఆకలి "నేనున్నాను" అంటూ విజృంభించసాగింది.

దాదాపుగా రోడ్డు నిర్మానుష్యంగా వుంది. అర్ధరాత్రి అవడంతో హోటళ్ళు కూడా మూసివేస్తున్నారు. సినిమా హాలు దగ్గర ఉన్న సమోసాల స్టాల్‌లో మిగిలినవి కొనుక్కుని ఆరురావురుమంటూ తిని వేడి వేడి టీ త్రాగి రూమ్‌కి వచ్చేసాడు.

సత్యం మరుసటి రోజు హాస్పిటల్‌కి వెళ్దామనుకున్నాడు. కానీ ఆఫీసులో అర్జంట్ వర్క్ ఉండటంతో వెళ్ళడం కుదరలేదు. డిశ్చార్జ్ అయిపోయి ఉంటారని ఇక వెళ్ళలేదు.

పదిహేను రోజుల తరువాత ఆదివారం నాడు పబ్లిక్ గార్డెన్స్‌లో తలవని తలంపుగా సత్యం, సాగర్ తారసపడ్డారు.

"మీ నాన్నగార్కి ఎలా ఉందండీ?" సత్యం సాగర్‌ని ప్రశ్నించాడు.

"ఫర్వాలేదండి. రెండు నెలలు కట్టు ఉంచాలన్నారు. మందులు వాడుతున్నామండి. నాన్నగారు అమ్మగారు మిమ్మల్ని ఎన్నోసార్లు గుర్తుచేస్తున్నారు. నేను కంగారులో మీ ఫోన్ నెంబరు కూడా తీసుకోలేదు. మిమ్మల్ని ఒకసారి ఇంటికి తీసుకు వెళ్తాను. నా కోసం మీరు రాక తప్పదు" అన్నాడు సాగర్.

అతడి గొంతులో ఉద్వేగాన్ని గమనించిన సత్యం "ఇక్కడికి దగ్గరలోనే నా రూమ్ ఉంది. ఇప్పుడు మీరు రండి. మరోసారి నేను వస్తాను. చీకటి పడిపోయింది కదా" అన్నాడు.

"సరే పదండి" అంటూ లేచాడు సాగర్.

బ్యాచ్‌లర్ రూము ఎలా ఉండాలో అలాగే ఉంది సత్యం రూము. అంతా చూసి "మీ తల్లిదండ్రులు ఎక్కడ ఉంటారు? మీకు పెళ్ళవలేదా" అన్నాడు సాగర్.

సమాధానం చెప్పకుండా మాట దాటవేసాడు సత్యం. చేసేదేమీ లేక కాసేపు ఉండి వెళ్ళిపోయాడు సాగర్.

సాగర్ తల్లిదండ్రుల ఆహ్వానంతో సాగర్ యింటికి కూడా సత్యం వెళ్ళాడు. వాళ్ళు తన పట్ల చూపించిన

## ఛార్మి కోరిక

గ్లామరస్ స్టార్‌గా తనదైన క్రేజ్ సంపాదించుకున్న ఛార్మికి మధ్య సినిమాలు తగ్గిన సంగతి అందరికీ తెలుసు. అయితే తనదైన స్పెషాలిటీ వుండే సినిమాల్ని సెలెక్ట్ చేసుకుని నటిస్తున్న ఛార్మికి ఓ కోరిక వుందిట. అదేంటంటే-కమల్ హాసన్ 'దశావతారం' సినిమాలో చేసినట్టుగా ఒకే చిత్రంలో పది పాత్రలు వేసి ప్రేక్షకుల్ని మెప్పించాలనిట. ఆమె కోరిక బాగానే వుంది. అలాంటి పాత్రలు ఆమెకోసం రూపొందించే నిర్మాతా, దర్శకులు మరి ఎక్కడున్నారో కదా!

ప్రేమ ఆప్యాయతలకు సత్యం నిలువెల్లా కంపించిపోయాడు.

"నేను చేసింది ఏమీ లేదు" అన్నా వాళ్ళు వినిపించుకోలేదు. అలా మొదలయిన వారి స్నేహం దిన దిన ప్రవర్ధమానమైంది. సంవత్సర కాలంలోనే 'ఒరే' అనుకునే వరకు వచ్చింది.

సత్యం సహజంగా మాటకారి. ఎటువంటి వారినయినా ఇట్టే నవ్వించగలడు. సత్యం ఎక్కువ భాగం సాగర్ ఇంట్లోనే ఉండేవాడు. ఆఫీసు నుండి ముందు సాగర్ ఇంటికి వచ్చి వాళ్ళతో కొద్ది సమయం గడిపి తన ఇంటికి వెళ్ళేవాడు. సాగర్ అమ్మ నాన్నలతో తన స్వంత తల్లిదండ్రులతో ఉన్నట్లుగా వుండేవాడు. వాళ్ళ కోసం ఏవో ఒక తినుబండారాలు, పళ్లు కొనుక్కురావడం తినే దాకా ఊరుకోకపోవడం చేసేవాడు. వాళ్ళు కూడా సత్యంని సొంతబిడ్డలాగే భావించేవారు. ఎప్పుడైనా సత్యం ఆలస్యంగా వస్తే ఎంతో కంగారుగా ఎదురుచూస్తుండేవారు.

సాగర్‌కి పెళ్ళి ప్రయత్నాలు మొదలుపెట్టారు పెద్దవాళ్ళు. సత్యంని కూడా పెళ్ళి గురించి అడగగానే ఏదో వంకతో అక్కడ నుండి తప్పుకునే వాడు. మన ఇద్దరం ఒకే సారి పెళ్ళి చేసుకుందామా అని సాగర్ అనగానే పేలవంగా నవ్వేవాడు సత్యం. ఎందుకో అతనికి తన గురించి చెప్పడం ఇష్టం లేదని గ్రహించాడు సాగర్.

ఆనాడు ఆగస్టు పదిహేనవ తేదీ. ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. సెలవురోజు కావడంతో సాగర్ సత్యం రూముకి వెళ్ళాడు. సత్యం సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తూ పరధ్యానంగా కనిపించాడు.

"ఏరా? ఏమిటలా ఉన్నావు? అలా తిరిగి వద్దాం పద" అన్నాడు సాగర్.

"నాకు రావాలని లేదురా! నువ్వు వెళ్ళు"

"అదేంటి? ఎందుకని రావాలని లేదు? ఆముదం తాగినట్లు ఆ ముఖం ఏంటి? కొంపదీసి ప్రేమలో పడ్డావా? దేవదాసులా సిగరెట్టు పానం చేస్తున్నావా?" కాస్త హాస్యం జోడిస్తూ అన్నాడు సాగర్.

"నన్ను విసిగించకురా..ఇవాళ నా మనసేం బాగా లేదు. నన్ను ఒంటరిగా వదిలెయ్యరా" అన్నాడు సత్యం.

ఆ మాటలకు సత్యం వైపు పరీక్షించి చూసాడు. ఎప్పుడూ నవ్వుతూ కళకళలాడే మొహం పీక్కుపోయి లంఖణం చేసినట్లుగా ఉంది.

కొంతసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారిద్దరూ. కాసేపాగి "నువ్వెందుకలా ఉన్నావో కారణం చెప్పవా?" అన్నాడు సాగర్.

సత్యం మౌనంగా వున్నాడు.

"అరేయ్! ఈ రోజు యావద్భారత దేశానికే పండుగ రోజు. కుల మత వివక్షత లేకుండా ఒక్కుమ్మడిగా అందరూ సంతోషంగా గడుపవలసిన రోజు. ఇటువంటి రోజు ఈ దిగులేమిట్రా? అసలెందుకిలా వున్నావు? నీ గురించి ఎప్పుడేమి అడిగినా చెప్పవు. నేను నిన్ను కావాలనుకున్నంతగా నీవు నన్ను అనుకోవడం లేదు. నీకిష్టం లేకపోయినా సరే. చెప్పకపోతే నిన్ను వదిలేది లేదు" అని భీష్మించుకున్నాడు సాగర్.

భారంగా ఒక నిట్టూర్పు విడిచి "అలా అనవద్దు సాగర్. చెప్తాను విను" అంటూ మళ్ళీ సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"నీ దగ్గర ఉన్న దురలవాటు ఇదొక్కటే. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని చిన్నప్పటి నుండి చదువుకున్నాము. ఏమిటిది?" కోపంగా అన్నాడు సాగర్.


సత్యం సమాధానమివ్వకుండానే చెప్పడం మొదలుపెట్టాడు.

"నేను పుట్టిన నాలుగు సంవత్సరాలకే నా తల్లి చనిపోయింది. మా నాన్నగారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాజమండ్రిలో పనిచేస్తుండేవారు. రాజమండ్రిలోనే నా చదువు పూర్తయింది. ప్రతి వేసవి సెలవులకు అమలాపురం మా మావయ్యగారింటికి వెళ్ళేవాడిని. చిన్నప్పుడు పల్లెటూరు వాతావరణాన్ని ఎంజాయ్ చేయడానికి వెళ్ళినా తరువాత తరువాత వనిత కోసం వెళ్ళేవాడిని. వనిత మామయ్య గారాలబిడ్డ. చిన్నప్పుడు కలిసి ఆడుకునే వాళ్ళం. పెద్దయ్యాక నన్ను చూసి సిగ్గుపడి తప్పుకునేది. వనతి కళ్ళల్లో నా పట్ల యిష్టం కనిపించేది. అదంతా నాకెంతో మురిపెంగా అనిపించేది. చిన్నప్పటి స్నేహం మా మధ్య ప్రేమగా మారింది. అందరూ మా ఈడుజోడు బాగుందని అంటుంటే ముసి ముసి నవ్వులు నవ్వుకునేవాళ్ళం.

నాకు ఇక్కడ ఉద్యోగం రావడంతోనే వనితతో పెళ్ళిచేసేశారు. చిన్న వయసులో ఉద్యోగం రావడం, వివాహం జరగడంతో అంతా సంతోషంగా అనిపించింది. రోజులు అతి వేగంగా గడిచాయి. లిప్తపాటు కాలంలో రెండు సంవత్సరాలు దొర్లాయి.

మా నాన్నగార్కి హార్ట్‌ఎన్‌లార్జ్ అవడంతో వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని మా దగ్గరకే వచ్చేసారు. వనిత నాన్నగారిని జాగ్రత్తగా చూసుకునేది. అన్ని సపర్యలు చేసేది. ఆయన కూడా కోడలిని అపురూపంగా చూసుకునేవారు.

వనిత నెల తప్పింది. మా నాన్నగారి ఆనందానికి అంతే లేదు. నా సంగతయితే చెప్పనవసరమే లేదు. వనితను ఏ పని చేయనిచ్చే వాళ్ళం కాదు. వంటలో కూడా



## దటీజ్ తమన్నా!

హిందీలో ఒకటీ అరా అవకాశాలు వస్తున్నా తన దృష్టిని మాత్రం దక్షిణాది పైనే కేంద్రీకరిస్తున్నానంటోంది తమన్నా. ఎందుకంటే ఇక్కడ తనకి హీరోయిన్‌గా మంచి ఆదరణ, గౌరవం వున్నాయి. అదే తను బాలీవుడ్‌లో చాన్సుల కోసం ప్రయత్నాలు చేస్తే- తననో జూనియర్ లానే చూస్తారని, అలాంటిది తనకిష్టం లేదని అంటుంది తమన్నా. ఎంచక్కా తనకి డిమాండ్ వున్న ఫీల్డులో హాయిగా కాలక్షేపం చేయడం కంటే మించింది ఇంకేం వుంటుంది చెప్పండి? అనేది తమన్నా ఆలోచన. తెలివైనదే కదూ!

సహాయం చేసేవాడిని. వనితకు ఐదవ నెల రాగానే మావయ్య తొలి కాన్పు అని తీసుకు వెళ్తానన్నాడు. వనిత మాకు ఇబ్బంది అని వెళ్లనని మొరాయించింది. కానీ వేవిళ్ళతో బాధపడుతున్న తను మా దగ్గర కంటే పుట్టినింటిలోనే ఆరోగ్యంగా ఉంటుందని మా నాన్న గారు వెళ్ళమనడంతో అయిష్టంగానే వెళ్ళింది. అతి భారంగా రోజులు లెక్కబెట్టుకుంటూ కాలం గడిపాను. వనితకు ఎనిమిదవ నెలలోనే నెప్పులు వచ్చాయి. హాస్పిటల్‌కు తీసుకువెళ్తున్నాం రమ్మని మావయ్య ఫోన్ చేయడంతో నాన్న గారు, నేను బయలుదేరి వెళ్ళాము. మేము వెళ్ళేసరికే అంతా అయిపోయింది. కడుపులో శిశువు అడ్డం తిరిగి తల్లీ బిడ్డ ఇద్దరూ మరణించారు.

"వనిత మనల్ని వదిలేసి వెళ్ళిపోయిందిరా సత్యం! ఇక మేమెలా బ్రతకాలి" అంటూ మావయ్య వలవలా ఏడ్చేశాడు. మా నాన్నగారు అదంతా చూసి మ్రాన్పడిపోయారు. ఆయన గుండెకు తట్టుకునే శక్తిలేకపోయింది. హార్ట్‌స్ట్రోక్ వచ్చి వెంటనే ప్రాణం పోయింది. దెబ్బ మీద దెబ్బతో నాకు మతి పోయింది. నా చేతుల మీదుగా ఇద్దరికీ దహన క్రియలు చేసాను. ప్రాణానికి ప్రాణమైన వ్యక్తులను కోల్పోవడం సామాన్యమైన విషయం కాదు. ఏడ్చి ఏడ్చి అలసిపోయాను. ఇక ఓపిక కూడా లేదు. బ్రతికినంతకాలం ఇలా ఒంటరిగా ఉండడం జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం తప్ప సరిగ్గా ఆగస్టు పదిహేనవ తేదీన ఈ దుర్ఘటన జరిగింది. అందరికీ పండుగ రోజు నాకు దురదృష్టకరమైన రోజు" అంటూ బాధగా ముగించాడు సత్యం.

ఎప్పుడూ నవ్వుతూ ఉండే సత్యం వెనుక ఇంతటి విషాధగాధ ఉందని ఊహించని సాగర్ చిత్తరువయ్యాడు.

ఏమని ఓదార్చాలో కూడా తెలియక అక్కడ కాసేపు మౌనంగా కూర్చుని సత్యం భుజం తట్టి లేచి ఇంటికి వెళ్ళిపోయాడు సాగర్.

కొన్నాళ్ళయ్యాక మళ్ళీ ఒకసారి సత్యంతో మళ్ళీ పెళ్ళి చేసుకొమ్మని ప్రస్తావించాడు సాగర్.

"ఇంకెప్పుడూ నన్ను అడుగవద్దు. వనితను మరువడం నా వల్ల కాదు" అని తీవ్రంగా ఖండించాడు సత్యం.

స్నేహితుడి జీవితం ఎలా మెరుగు పరచాలా అని సాగర్ ఆలోచించటం మానలేదు.

మరి కొద్దిరోజుల తరువాత సాగర్ ఇంటికి వెళ్ళిన సత్యానికి వాకిట్లో ఎదురయిన అమ్మాయిని చూడగానే షాకయ్యాడు.

"ఏమిట్రా? మా చెల్లిని చూసి భయపడ్డావా? లోపలకు రా!" అంటూ లోపల నుండే హాల్లోకి వచ్చాడు సాగర్.

"నేనేమంత రాక్షసిలా లేను" చిరుకోపంగా అంటున్న ఆ అమ్మాయి వంకే చూస్తుండిపోయాడు



## పాపం రీమా!

మణిరత్నం 'రావణ్' మండోదరి పాత్రకి నయనతారని అడిగితే డేట్స్ ప్రాబ్లం వచ్చి ఆమె ఒప్పుకోలేకపోయిందిట. ఆ తర్వాత రీమాసేన్‌కి కూడా ఇదే పరిస్థితి తలెత్తిందిట. మణిరత్నం లాంటి దర్శకుడి చిత్రంలో నటించే చాన్స్ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూసే వాళ్లెంతమందో? అలాంటిది రీమాకి ఊహించని విధంగా ఆ చాన్స్ వచ్చింది. కానీ రీమాకి కూడా నయనతార పరిస్థితే ఎదురైందిట. సెల్వరాఘవన్ కొత్త చిత్రంలో నటిస్తున్న రీమాసేన్ ఆ సినిమా పూర్తయేదాకా మరే చిత్రాన్ని చేయకూడదనే కాంట్రాక్ట్ వుండడంతో ఏం చేయలేని నిస్సహాయ పరిస్థితిలో వుండిపోయిందిట రీమా.

సత్యం.

సత్యం వంక చూస్తూ "ఇది మా చెల్లి శాంతి. ఎమ్.ఎస్.సి ఫిజిక్స్ పరీక్షలు వ్రాసి సెలవులకు ఇక్కడ కొచ్చింది. మా పిన్ని కూతురు కానీ నాకెప్పుడు వేరుగా అనిపించదు. తను నాకు మంచి ఫ్రెండు కూడా" అని చెప్పాడు సాగర్.

శాంతి వైపు తిరిగి "వీడు సత్యం అని ఆపద సమయంలో ఆదుకున్న ఆప్తమిత్రుడు. మా మధ్య పరిచయం ఏర్పడి స్వల్పకాలమయినా ఎంతో కాలం నుండి స్నేహం ఉన్నంత బంధం ఏర్పడింది. చాలా మంచివాడు" అన్నాడు తిరిగి.

"నమస్తే! మీరు అన్నయ్య మాటల ద్వారా నాకు తెలుసు. నేనే మీకు తెలియదని ఇప్పుడే అర్థమయింది" అంది శాంతి సత్యం వైపు చూస్తూ చేతులు జోడించి.

"నమస్తే!" ఇంకేమి మాట్లాడకుండా తలదించుకున్నాడు సత్యం.

సాగర్ అమ్మ నాన్నలు ఏదో పలకరిస్తుంటే ఏదో మాట్లాడుతున్నాడు కానీ సత్యం మనసు మనస్సులో లేదు.

"కాఫీ తీసుకోండి" శాంతి కాఫీ కప్పులతో వచ్చి అందరికీ ఇచ్చింది.

"థాంక్స్" అంటూ ఆమె వైపు చూసాడొకసారి. చూపులు బలవంతంగా మార్చుకొని గబగబా కాఫీ త్రాగేసి అక్కడ నుండి సాగర్ ఎంత బలవంతం చేసినా ఉండకుండా రూముకెళ్ళిపోయాడు సత్యం.

శాంతి రూపం సత్యం కళ్ళ నుండి పోవడం లేదు. పెద్ద పెద్ద కళ్ళు, సన్నని ముక్కు, చిన్ని నోరు, పెద్ద తలకట్టు-ముమ్మూర్తులా వనతి పోలికలతో ఉంది.

"ఇదెలా సాధ్యం! ఎప్పుడూ వనిత ఆలోచనలతో ఉండే తనకలా కనిపిస్తుందేమో! ఛ..తన మనసు ఇలా బలహీన పడిందేమిటి?" తనను తను తిట్టుకున్నాడు.

ఆ రాత్రి పక్కమీద పడుకున్నా దన్న మాటే కానీ క్షణం సేపు కూడా కళ్ళు మూతపడలేదు.

మరుసటి రోజు సత్యం సాగర్ యింటికి వెళ్ళలేదు. సాగర్ ఫోన్ చేసినా ఏదో వంక చెప్పి తప్పించుకున్నాడు. అలా రెండు రోజులు గడిచాయి. మూడవ రోజు తెల్లవారకుండానే సత్యం రూముకి సాగర్ వచ్చాడు.

రావడంతోనే "ఎందుకని

"యింటికి రావడం లేదు?" అని పోట్లాడినంత పని చేసాడు.

"అదేం లేదురా పనివత్తిడి" అని ఏదో కారణం చెప్పబోతున్న సత్యంని "నాకు తెలుసు మా యింట్లో శాంతి ఉందని రావడం మానేసావు. ఆ రోజు దాన్ని చూసిన నుండి నీ ఫీలింగ్స్ మారిపోయాయి" అన్నాడు సాగర్.

సత్యం తలదించుకున్నాడు.

రెండు నిముషాల మౌనం తరువాత "శాంతిలో వనిత పోలికలు కనిపిస్తున్నాయి. ఎంతగా మనసును కంట్రోల్ చేసుకుందామనుకున్నా వీలుకావడం లేదు. తను ఉన్నన్ని రోజులు అటుకేసి రాకపోవడమే మంచిదని" నీళ్ళు నమిలాడు సత్యం.

"అదానంగతి! నీ ప్రేమను ఇంతగా పొందిన వనిత అదృష్టవంతురాలు. శాశ్వతంగా నిలుపుకోలేకపోయినందుకు దురదృష్టవంతురాలు కూడా! శాంతి కూడా అదృష్టహీనురాలే. పోలికలొకటిగా ఉన్నట్లే రాతలో కూడా సమానులే" అన్నాడు సాగర్.

"శాంతికేమయింది? అందం, చురుకుదనం, చదువు అన్నీ మూసపోసుకున్నట్లుగా ఉంది"

"అన్నీ ఉన్నాయి కానీ దాని జాతకంలో కుజ దోషముందంట. చేసుకున్నవాడికి ఆయుక్షీణమట. అందుకని వచ్చిన సంబంధాలు వచ్చినట్లే పోతున్నాయి. ఇప్పుడు శాంతే పెళ్ళి వద్దంటుంది. చూస్తూ చూస్తూ ఆయుక్షీణమంటే ఎవరు ముందుకొస్తారు చెప్పు?"

"ఈరోజుల్లో కూడా జాతకాలు నమ్మేవాళ్ళున్నారా? అంతా ట్రాష్!" అంటూ సిగరెట్ కోసం చేయి చాపాడు టేబుల్ మీదకు సత్యం.

"ఇది నీవు మానవా?" సిగరెట్ బాక్స్ అందిస్తూ అడిగాడు సాగర్.

"వనిత నిష్క్రమణతో ఈ అలవాటు ఆరంభమయింది" అన్నాడు సత్యం.

"ఒక మాట అడగనా సత్యం?" మొహమాటంగా అడిగాడు సాగర్.

"నా దగ్గర కూడా సందేహమా నీకు"

"శాంతిని పెళ్ళి చేసుకుంటావా?"

నోట్లో సిగరెట్ పీల్చటం కూడా మరచిపోయి "ఏమంటున్నావ్ సాగర్?" అన్నాడు సత్యం.

"శాంతి గురించి అన్నీ చెప్పి మరీ అడుగుతున్నా. నీకిష్టమేనా?"

"నేను తిరిగి పెళ్ళిచేసుకోవడం అనే ఊహ కూడా నాలో లేదు. కానీ చిత్రంగా శాంతిని చూస్తుంటే వనితను చూస్తున్నంత ఆనందం అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతున్నాయి. నిజానికి శాంతికి నేను ఏ విధంగానూ సరిపోను. మంచి సంబంధాలు వస్తాయి. తొందరపడకు సాగర్" అన్నాడు సత్యం.

"రెండవ పెళ్ళి అనేది తప్పనీకు ఎంచదగ్గ లోపమేమీ లేదు. ఇదుగో ఈ సిగరెట్టు కూడా. శాంతి ఒప్పుకుంటే నీకభ్యంతరం లేదుగా?" సాగర్ అడిగాడు.



కొద్దిసేపు మౌనంగా తరువాత "లేదు" అన్నాడు సత్యం సంకోచంగానే.

"మళ్ళీ మాట మార్చవుగా! శాంతికి చెప్పవచ్చుగా?" అనుమానం సాగర్ గొంతులో.

"ఊహూ! మార్చను"

చాలా ఆనందంగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు సాగర్.

మరికొద్ది సేపట్లో శాంతి ఒప్పుకున్నట్లుగా సాగర్ ఫోన్ చేసి చెప్పాడు సత్యంతో.

తెలియని ఆనందం సత్యంలో కలిగింది.

పెద్దల సమక్షంలో సత్యం, శాంతిల వివాహం అట్టహాసంగా జరిగింది. పెళ్ళి జరిగాక సత్యం జేబులో నుండి సిగరెట్ బాక్స్, లైటర్ తీసుకొని సాగర్ "ఇక వీటి అవసరం నీకు లేదు" అన్నాడు.

ఒక్కసారిగా నవ్వాడు సత్యం అంగీకార సూచనగా.

తొలిరేటు శాంతి సత్యంతో "నేను మీకొక నిజం చెప్తాను. అది ఎలాంటిదయిన మీరు కోపగించుకోకుండా వాస్తవం గ్రహించండి. అంతేగానీ దీని ప్రభావం మన జీవితంపై ఉండకూడదు" అంది.

ఏమయి ఉంటుందా అని సత్యం మనసు కీడు శంకించింది. భయపడుతూనే సరేనంటూ తలాడించాడు.

"మీ గురించి నాకు అన్ని విషయాలు తెలుసు. అన్నయ్య ఎప్పుడూ చెప్తుంటాడు. చూడకపోయినా మంచి అభిప్రాయం ఏర్పడింది. అన్నయ్య మీ జీవితం మోడువారి పోయిందని బాధపడుతుంటే నాకు కూడా అదే భావం కలిగింది. మీరు వివాహానికి సుముఖంగా లేరని తెలిసి నాకు కుజదోషం ఉందని చెప్పమన్నాను. మీ మనస్తత్వం మాకు తెలుసు. నా మీద జాలితోనయినా ఒప్పుకుంటారు అనుకున్నాం. అదే జరిగింది. అంతేకాక వనిత పోలికలు నాలో ఉండడం కూడా నా అదృష్టం. నూరు అబద్ధాలాడయినా ఒక పెళ్ళి చేయమంటారు. మేము ఒక అబద్ధం ఆడి పెళ్ళి చేసాం" శాంతి చెప్పడం ఆపి సత్యం ముఖంలోకి చూసింది.

అవాక్కయిన సత్యం "నీకు ఏ దోషం లేకుండానే నన్ను యిష్టపడ్డావా?" అన్నాడు సత్యం.

"మనస్ఫూర్తిగా మీ జీవితంలోకి అడుగు పెట్టాను" ప్రశాంతంగా అంటున్న శాంతిని కళ్ళార్పకుండా చూసాడు సత్యం.

మోడుబారిన తన జీవితాన్ని చిగురింపజేసిన సాగర్, శాంతిల మంచితనానికి మైమరిచాడు సత్యం.

★

## నో రికమెండేషన్స్

తెలుగు నుంచి తమిళరంగానికి ఈమధ్యనే వెళ్లి ఇప్పుడిప్పుడే బిజీ అవుతోంది పూనమ్ బజ్వా. అయితే ఆమెకి అక్కడ యువహీరో జీవా మంచి ప్రోత్సాహాన్నిస్తున్నట్టు కోలీవుడ్ జనాలు తెగ చెప్పుకోవడం మొదలైంది. తనకి తెలిసిన నిర్మాతా దర్శకులకు పూనమ్‌ని రికమెండ్ చేస్తున్నాడనే వార్తలను ఖండిస్తూ పూనమ్- 'నాకెవరి రికమెండేషన్లూ అవసరం లేదు. నా టాలెంటే నాకు పెద్ద రికమెండేషన్. ఇలాంటి వార్తలన్నీ గిట్టనివాళ్ల ప్రచారమే' అంటూ కొట్టిపారేసింది.